

నగరానికి విచ్చేసిన రాష్ట్రపతి

21 వరకు శీతాకాల విడిది

> 11

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

బుధవారం WEDNESDAY 18.12.2024

కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+8 Pages NIPUNA supplement

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 173 ‖ వెల (Price) రూ.6.50

తదియ

బుధవారం, సూర్యోదయం: 6-40, సూర్యాస్తమయం: 5-45. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: తదియ ఉదయం 10-06 వరకు. తదుపరి చవితి. నక్షత్రం: పుష్యమి రాత్రి 12-58 వరకు. వర్జ్యం: ఉదయం 8-49 నుంచి ఉదయం 10-26 వరకు. రాహుకాలం: పగలు 12-12 నుంచి పగలు 1-35 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-50 నుంచి పగలు 12-34 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-30 నుంచి రాత్రి 8-07 వరకు. సంకష్టహర చతుర్థి చంద్రోదయం రాత్రి 8-45 గంటలకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

# కేసీఆర్ పాలనలో ఆరోగ్య తెలంగాణ

- 40% తగ్గిన శిశు మరణాలు..46 శాతానికి మాతృమరణాలు
- కేసీఆర్ కిట్ బంపర్ హిట్.. సాధారణ ప్రసవాలకు తోడ్పాటు
- అమ్మఒడి, ఆరోగ్యలక్ష్మికి తోడు మౌలికవసతుల కల్పన
- 13.9 లక్షల మందికి ఆర్థిక భరోసానిచ్చిన కేసీఆర్ పాలన
- మారిన సర్కారు దవాఖాన.. వైద్యంపై ప్రజల్లో పెరిగిన నమ్మకం
- కాంగ్రెస్ ఏలుబడిలో ఏడాదిలోనే తలకిందులైన వైద్యారోగ్యం
- న్యూట్రిషన్ కిట్ బంద్.. సాధారణ ప్రసవాలకు తగ్గిన ప్రాధాన్యం

## మాతాశిశు సంరక్షణలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రం

ఆర్బీఐ ముద్ర

## పదేండ్ల వైద్య విజయాలకు రిజర్వ్ బ్యాంక్ కితాబు

కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రం ఆరోగ్య తెలంగాణగా అవతరించింది. మాతాశిశు సంరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలిచింది. బాలింతలకు పౌష్టికాహారం, దవాఖాన చెకప్‌కు ప్రభుత్వమే తీసుకెళ్లడం, టిఫా యంత్రాలు, గర్భిణులకు కేసీఆర్ కిట్ వంటివి అమలు చేయడంతో సాధారణ ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆర్బీఐ తాజా నివేదిక కితాబిచ్చింది. కానీ గడిచిన ఏడాది కాలంలో ఏం జరిగింది? న్యూట్రిషన్ కిట్ బంద్ అయ్యింది. దవాఖానల్లో మళ్లీ దశాబ్దం కిందటి దుర్భర దృశ్యాలు పునరావృతమవుతున్నాయి. > 2





## ధనిక రాష్ట్రంగా తెలంగాణ

- కేసీఆర్ నాయకత్వంలోనే సమగ్రాభివృద్ధి
- రాష్ట్రానికి వచ్చిన జాతీయ అవార్డులే నిదర్శనం
- రాజ్యసభలో రాజ్యాంగంపై జరిగిన చర్చ సందర్భంగా బీఆర్ఎస్ పక్షనేత సురేశ్‌రెడ్డి > 11

### • అసెంబ్లీ: నిరసన బేడీలు



లగచర్ల ఫార్మా బాధిత రైతులకు రేవంత్ సర్కార్ బేడీలు వేయడంపై బీఆర్ఎస్ శాసనసభ్యుల నిరసన కొనసాగుతున్నది. మంగళవారం అసెంబ్లీకి నల్లఅంగీలు ధరించి వచ్చిన ఎమ్మెల్యేలు చేతులకు బేడీలతో నిరసనకు దిగారు. ప్రభుత్వ దమననీతికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శాసనసభలో లగచర్ల ఘటనపై చర్చను చేపట్టాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్, ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, సుధీర్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, సంజయ్, అనిల్ జాదవ్ తదితరులు నిరసనలో పాల్గొన్నారు.



**అంబేద్కర్‌కు వినతులు**

లగచర్ల రైతులపై దమనకాండకు నిరసనగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టాయి. నల్లగొండ జిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, నేతలు.

### • మండలి: నినాదాల హోరు



లగచర్ల గిరిజన రైతులపై సర్కారు దమనకాండను బీఆర్ఎస్ ఎండగట్టింది. రైతులకు బేడీలు వేయడాన్ని నిరసిస్తూ శాసనమండలిలో సభ్యులు ఆందోళనకు దిగారు. నల్లఅంగీలు ధరించి, ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలతో హోరెత్తించారు. లగచర్ల అంశంపై చర్చ జరుపాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పట్టుబట్టడంతో అధికార పక్షం ఉక్కిరిబిక్కిరైంది. చర్చకు చైర్మన్ తిరస్కరించడంతో పరిస్థితి అదుపుతప్పింది. చివరికి లఘు చర్చ సాగకుండానే మండలి బుధవారానికి వాయిదా పడింది. ఆ తర్వాత చైర్మన్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ ఆందోళన కొనసాగింది.

# రైతుల కోసం సుప్రీంకు!

## లగచర్లపై కోర్టులో, అసెంబ్లీలో పోరాడుతం

- ఫార్మా బాధిత రైతులకు అండగా బీఆర్ఎస్
- ఏడాదిలోనే రేవంత్ రంగు బయటపడ్డది
- అల్లుడు, అదానీ కోసమే గిరిజన రైతుల చెర
- రేవంత్..ప్రజలపై ప్రేముంటే వెల్దండలో నీకున్న 500 ఎకరాల్లో ఫార్మా కంపెనీలు పెట్టుకో!
- ప్రజాపాలన అంటే అరెస్టులు, అరాచకమేనా?
- లగచర్ల నుంచే రేవంత్‌రెడ్డి పతనం మొదలు
- రుణమాఫీపై సవాల్‌చేస్తే పారిపోయిన సర్కార్
- తెలంగాణ భవన్‌లో కొడంగల్ నియోజకవర్గ నేతలు, కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

**ఫార్ములా-ఈ రేస్‌పై చర్చ పెట్టే దమ్ముందా?**

'రేవంత్‌రెడ్డీ.. అరెస్ట్, అరెస్ట్ అంటూ భయపెట్టుడు కాదు. నీకు దమ్ముంటే కనీసం 15 రోజులు అసెంబ్లీని నిర్వహించు. పది రోజులు ప్రజా సమస్యలపై మిగిలిన ఐదు రోజులు మీరు ఆరోపిస్తున్న ఫార్ములా-ఈ రేస్‌పై చర్చపెట్టు' - కేటీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 17 (నమస్తేతెలంగాణ): లగచర్ల రైతుల కోసం అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రైతులు, పట్నం నరేందర్‌రెడ్డి అరెస్ట్ విషయంలో నాంపల్లి కోర్టులో వాదనలు పూర్తయ్యాయని, బుధవారం బెయిలు వస్తుందని లాయర్లు చెప్తున్నారని పేర్కొన్నారు. ఒకవేళ బెయిలు రాకున్నా అధైర్యపడాల్సిన అవసరం లేదని, మంచి లాయర్లను పెట్టి హైకోర్టు, అవసరమైతే సుప్రీంకోర్టులోనూ కొట్లాడతామని స్పష్టం చేశారు. తన గురించి కాకుండా రైతులకు బెయిల్ ఇప్పించాలని అడుగుతున్న నరేందర్‌రెడ్డి గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయనకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో కొడంగల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లుడు, అదానీ కోసమే కొడంగల్ భూములు గుంజుకొంటూ రైతులను చెరబడుతున్నారని నిప్పులు చెరిగారు. నిజంగా నియోజకవర్గ ప్రజలపై ప్రేమ ఉంటే వెల్దండలో రేవంత్‌కు ఉన్న 500 ఎకరాల్లో ఫార్మా పరిశ్రమలు పెట్టాలని డిమాండ్ చేశారు. భూములివ్వబోమన్న లగచర్ల రైతులు, అన్యాయాన్ని > 10వ పేజీలో

# మరో లగచర్ల.. పలిమెల

## దక్కన్ సిమెంట్స్‌కు పేద రైతుల భూములు

### కాస్తు భూములకు కాంగ్రెస్ పెద్దల ఎసరు

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇలాకాలో 300 ఎకరాల భూములు 'హస్త'గతం
- 16 ఏండ్ల క్రితమే రైతుల కండ్లు గప్పి మంత్రి అనుచరుల పేరిట రిజిస్ట్రేషన్
- ఇప్పుడు వారి నుంచి దక్కన్ సిమెంట్స్‌కు భూములు కట్టబెట్టేందుకు ప్రయత్నాలు
- రోడ్డున పడనున్న వందలాది రైతులు
- దక్కన్ సిమెంట్స్‌లో మంత్రి తమ్ముడికి 50% వాటా కోసమేనంటూ ఆరోపణలు
- భూములు ఇచ్చేది లేదంటున్న రైతులు




భూములను పరిశీలించేందుకు మోఖాపై బాధిత రైతులతో మాట్లాడుతున్న పుట్ట మధుకర్

వరంగల్, డిసెంబర్ 17(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ జయశంకర్ భూపాలపల్లి (నమస్తే తెలంగాణ)/ పలిమెల : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలోని లగచర్ల తరహాలోనే.. పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియోజకవర్గం మంథనిలోనూ భూ బాగోతం మొదలైంది. ఉమ్మడి రాష్ట్రంలో శ్రీధర్‌బాబు మంత్రిగా ఉన్నప్పుడు మొదలైన ఈ వ్యవహారం ఇప్పుడు పరకాష్ఠకు చేరింది. దశాబ్దాలుగా పేద రైతులు సాగు చేసుకుంటున్న భూములు పరిశ్రమల పేరిట మంత్రి అనుచరుల పేరు మీదికి, ఇప్పుడు వారి నుంచి సిమెంట్ ఫ్యాక్టరీ పేరు మీదికి మారుతున్నాయి. మొత్తం వ్యవహారంలో మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు > 10వ పేజీలో

రాష్ట్రంలో ఎంబీబీఎస్

## చదివితే స్థానికులే

- వారికి పీజీ అడ్మిషన్లు ఇవ్వాలి
- జీవో 148, 149లు రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధం: హైకోర్టు > 12



12 క్రుడ్ బ్యారెల్ ధర ₹87 96 171 118 195

### ఏడాదిలో కాంగ్రెస్ నిర్వాకం

# 1.23 లక్షల కోట్ల అప్పు

- అసెంబ్లీ సాక్షిగా అంగీకరించిన ఆర్థిక మంత్రి భట్టి
- ఎఫ్‌ఆర్‌బీఎం పరిధిలో రూ. 51,277.71 కోట్లు
- ఎఫ్‌ఆర్‌బీఎం యేతర రుణాలు మరో రూ. 62 కోట్లు
- రూ. 10,099.70 కోట్లకు చేరిన ఇతర రుణాలు



హైదరాబాద్, డిసెంబర్ 17(నమస్తే తెలంగాణ): తమ ప్రభుత్వం ఏడాది కాలంలో రూ. 1.23 లక్షల కోట్ల అప్పు చేసినట్టు శాసనసభ సాక్షిగా ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. మంగళవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులపై ప్రశ్నకు గానూ ఆయన ఈ విధంగా సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో ఎఫ్‌ఆర్‌బీఎం పరిధిలో > 3వ పేజీలో

## అప్పులు తెచ్చి కమీషన్లు పంచుకున్నరా?



- కొత్తగా ఒక్క ప్రాజెక్టు కట్టలే.. పథకం మొదలుపెట్టలే..
- తెచ్చిన అప్పుతో ఏం చేసిండ్రు?
- మేం 4.17 లక్షల కోట్లు తెస్తే.. 7 లక్షల కోట్లని దుష్ప్రచారం
- భట్టి సవాలుకు సిద్ధం.. అప్పులపై సభలో చర్చ పెడదాం
- తప్పుడు లెక్కలు చెప్పిన మంత్రిపై ప్రివిలేజ్‌మోషన్
- శాసనసభలో మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్ > 3

### గురుకుల ఘటనలపై

# సభాసంఘం వేయాలి

- ఏడాదిలో 850 మందికి పైగా అస్వస్థత
- పాము, ఎలుక కాటుకూ పలువురి మృతి
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థుల ఇంటిబాట
- రైతుకు బేడీలు.. సర్కారు దమననీతే
- మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనచారి



హైదరాబాద్, డిసెంబర్ 17 (నమస్తేతెలంగాణ): గురుకులాల ఘటనలపై నిజనిర్ధారణ కోసం సభాసంఘాన్ని ఏర్పాటు చేయాలని శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ గురుకులాల ఘటనలపై, రైతులపై సర్కారు దమననీతిపై ధ్వజమెత్తారు. ఏడాదికాలంగా రాష్ట్రంలో > 11వ పేజీలో

## ఎలుకలు కొరికి.. స్పర్శ కోల్పోయి..

- గురుకుల విద్యార్థినికి నరకయాతన
- ఖమ్మంలో పదోతరగతి విద్యార్థినిని పదకొండుసార్లు కొరికిన ఎలుకలు
- టీకా వేయించి చేతులు దులుపుకొన్న వసతిగృహ సిబ్బంది
- వ్యాక్సిన్లు వికటించి ప్రాణాపాయస్థితికి విద్యార్థిని
- పరిస్థితి విషమించడంతో ప్రైవేటు దవాఖానకు తరలింపు > 12



# 'జమిలి'కి తొలి అడుగు

- లోక్‌సభలో బిల్లులు ప్రవేశపెట్టిన కేంద్రం
- తీవ్రంగా వ్యతిరేకించిన ప్రతిపక్ష పార్టీలు
- బిల్లులు ప్రవేశపెట్టడానికి ఓటింగ్ నిర్వహణ
- అనుకూలంగా 269.. వ్యతిరేకంగా 198 ఓట్లు
- జేపీసీకి బిల్లులు పంపిస్తామన్న కేంద్ర ప్రభుత్వం

జమిలి ఎన్నికల దిశగా తొలి అడుగు పడింది. ఏకకాల ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం చేసే రెండు కీలక బిల్లులను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బిల్లులను ప్రవేశపెట్టడానికి ఓటింగ్ నిర్వహించగా 269 మంది అనుకూలంగా, 198 మంది వ్యతిరేకంగా ఓటేశారు. ఈ బిల్లులు 'రాజ్యాంగ విరుద్ధం' అంటూ ఇండియా కూటమి పార్టీలు వ్యతిరేకించాయి. జమిలి బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపుతూ బుధవారం తీర్మానం చేసే అవకాశం ఉన్నది. > 7

## 2034లోనే జమిలి!

బిల్లులోని అంశాలను బట్టి అంచనా వేస్తున్న నిపుణులు



10 Layer PLASTO GOLD

ప్లాస్టో నీటి కొరకు సురక్షితం

Call: 9346688180, 9175163403

### పంచాయతీల మనుగడ

## ప్రశ్నార్థకం

- జనవరి నుంచి రాష్ట్రానికి నిలిచిన గ్రాంట్లు
- ఎన్నికలు జరుగలేదని కేంద్ర నిధులు బంద్
- చేతులెత్తేసిన కలెక్టర్లు, ప్రత్యేక అధికారులు > 12
- 680 కోట్ల వరకు పేరుకుపోయిన బకాయిలు

## బాలింతల కడుపు కొడుతున్న సర్కార్

- అంగన్‌వాడీ కేంద్రాల్లో పాలకు కరువు
- డిమాండ్‌కు తగ్గట్టు సరఫరా కాని వైనం > 9
- ఈ నెలలో ఇప్పటివరకు 15% సప్లయ్
- గర్భిణులు, బాలింతలకు తప్పని తిప్పలు

## భవన నిర్మాణాలు సాగాల్సిందిలా..

> 7



- మార్గదర్శకాలు జారీ చేసిన సుప్రీంకోర్టు
- అక్రమ, అనధికార నిర్మాణాలకు అడ్డుకట్ట
- కీలకంగా మారనున్న కంప్లీషన్ సర్టిఫికెట్